## క్లుప్తంగా

### వైఎస్సార్ సీపీని గెలిపించండి

• ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ సతీమణి దుర్గ



ప్రచారం చేస్తున్న భరత్ భార్య దుర్గ

కుప్పం: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలిపించాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ సతీమణి దుర్గ కోరారు. శనివారం పట్టణంలోని 11 వార్డు దళవాయికొత్త పల్లెలో ఆమె ఇంటింటా ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ తరఫున తన భర్త భరత్, ఎంపీ అభ్యర్థిగా రెడ్డెప్ప పోటీ చేస్తున్నారని, రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి అఖండ మెజార్టీతో వారిని గెలిపించాలని కరపత్రాలు అందజేసి ఓటర్ల ను అభ్యర్థించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీ అధికారంలోకి తెచ్చుకోవా లని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### టీడీపీ, జనసేన తీరుని నిరసిస్తూ వలంటీర్ల రాజీనామా



రాజీనామా పత్రాలను సచివాలయ కార్యదర్శికి అందజేస్తున్న వలంటీర్లు

గంగవరం: మండలంలోని కొత్తపల్లె గ్రామ సచివాలయాల పరిధిలోని 20మంది వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు.తమ రాజీనామా పత్రాలను సచివాలయ కార్యదర్శికి అందజేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. తాము నిస్వార్థంగా ప్రజలకు సేవలు అందిస్తుంటే తెలుగుదేశం , జనసేన పార్టీల అధినేతలు ఈ మధ్యన వలంటీర్లను కించపరుస్తూ మాట్లాడటం తమను బాధకు గురిచేసిందన్నారు. ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజల దరికి చేర్చడమే తప్పా? అని సూటిగా ప్రశ్నించారు. తమనో సంఘవిద్రోహులగా చిత్రీకరిస్తూ పవన్ కళ్యాణ్ మాట్లాడటం దారుణమని ఖండించారు. వీరి తీరును నిరసిస్తూ రాజీనామాలు చేసినట్టు చెప్పారు. వలంటీర్లుగా ప్రజల్లో తమకో గుర్తింపు తెచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరచిపోమని, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వెంకటేగౌడ, రెడ్డెప్ప గెలుపు కోసం తమవంతు కృషి చేస్తామన్నారు.


### ప్రశాంతంగా పాలిసెట్



పాలిసెట్ ఎంట్రన్స్ రాసి వస్తున్న విద్యార్థులు

పలమనేరు: పట్టణంలో పాలిసెట్ శనివారం ప్రశాంతంగా జరిగింది. పట్టణంలోని ఐదు పరీక్ష కేంద్రాల్లో ఎంట్రన్స్ నిర్వహించారు. మొత్తం 1463 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 1,228మంది హాజరైనట్టు పాలిసెట్ కన్వీనర్ డాక్టర్ మహమూద్ తెలిపారు. ఈ పరీక్షల తీరును స్పెషల్ స్క్వాడ్ సభ్యులు లీలారాణి, డీటీ రషీవర్మ, ఎస్‌ఐ శివశంకర్ పరిశీలించారు. ఫలితాలను మరో రెండు వారాల్లో ప్రకటించనున్నట్టు పాలిసెట్ కన్వీనర్ తెలిపారు.

### జల్లి ఫ్యాక్టరీతో పంటలకు తప్పని నష్టం



మల్బరీ పంటపై చేరిన దుమ్మును చూపుతున్న రైతులు, రైతుల వెనుక కనిపిస్తున్న జల్లి ఫ్యాక్టరీ

పలమనేరు: పట్టణ సమీపంలోని గొల్ల్పిళ్లకొటూరు వద్ద ఎక్స్‌ప్రెస్ హైవే కోసం ఏర్పాటు చేసిన జల్లి ఫ్యాక్టరీ నుంచి వెలువడుతున్న కంకర దుమ్ము పంటలపై పడి తీవ్రనష్టం వాటిల్లుతోందని బాధిత రైతులు నిరసన వ్యక్తం చేశారు. శనివారం రైతులు విజయకుమార్, సుబ్బమ్మ, పురుషోత్తం, క్రిష్ణయ్య తదితరులు మాట్లాడారు. ఈ సమస్యపై ఇప్పటికే అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దుమ్ము పంటలపై పడి పంట దిగుబడి రావడం లేదని, మరోవైపు పంటలను తెగుళ్లు ఆశిస్తూ పెట్టుబడి కూడా దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మల్బరీ ఆకులపై దుమ్ము పడుతుండడంతో పట్టుపురుగులు ఈ ఆకులను తినడం లేదన్నారు. దీనిపై ఉన్నతాధికారులైనా స్పందించి జల్లి ఫ్యాక్టరీని పొలాలకు దూరంగా ఏర్పాటు చేయించాలని డిమాండ్ చేశారు.

# చెప్పింది చేస్తాడంతే

• చంద్రబాబులా హామీలతో దగా చేయరు
• జగనన్న పవర్ పాయింట్ ప్రజంటేషన్ సూపర్
• వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోపై జనం మాట




కొన్ని పథకాలకు సొమ్ము పెంపు వల్ల ఆయా వర్గాల వారికి మరింత మేలు కలుగుతుంది..పన్నులతో బాదుతున్నారని చంద్రబాబు చేస్తున్న ప్రచారం దుష్ప్రచారమని ఆయన పాలనలోనే బాదుడు మోత ఎక్కువని పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో జగనన్న బాగా చెప్పారు.. చంద్రబాబు ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక వాటిని నెరవేర్చకుండా ప్రజలను దగా చేశారు.. జగనన్న అలా కాదు..చెప్పిందే చేస్తాడు..చేసేదే చెబుతాడు..ఇది ఇదీ శనివారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోపై జనం ముక్తకంఠంతో చెప్పిన మాట.

(సాక్షి నెట్‌వర్క్)

### రైతుభరోసా పెంపు సంతోషం



వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో బాగుంది. రైతు భరోసా సాయాన్ని 16వేల రూపాయలకు పెంచడం మేలు చేస్తుంది. పంట పెట్టుబడికి ఇబ్బందులు ఉండవు. జగన్‌మోహన్‌రెడ్డి మాటిస్తే తప్పకుండా చేస్తాడనే నమ్మకం రైతుగా నాకు ఉంది. ఆయన ఇప్పటికే ఇచ్చిన హామీలను నెరవేర్చారు. –ఈశ్వరయ్య, నక్కపల్లె, పలమనేరు మండలం

### ఏమార్చే హామీలైతే కాదు



జగనన్న చెప్పాడంటే ఆ హామీలను తప్పకుండా నెరవేరుస్తాడని ఇప్పటికే చూశాం. ఇప్పుడిచ్చిన మేనిఫెస్టోలో మైనారిటీల అభ్యున్నతి, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, వైఎస్సార్ చేయూతల ద్వారా మహిళలను మహరాణులను చేసే లక్ష్యంగా ఉంది. ఓట్ల కోసం జనాన్ని ఏమార్చే హామీలిచ్చేకంటే ఖచ్చితంగా నెరవేరుస్తామని చెప్పిన జగనన్నపై మాకు నమ్మకం ఉంది. –షర్మిల, పలమనేరు

### ప్రజల్లోకి మేనిఫెస్టో తీసుకెళ్తాం



అమలు చేయడానికి సాధ్యమైన హామీలతోనే జగన్‌మోహన్ రెడ్డి మేనిఫెస్టోను విడుదల చేశారు. తప్పుడు వాగ్దానాలు, హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడం ఆయన స్వభావం కాదు. చెప్పిందే చేస్తారు.. చేసేదే చెబుతారు. నవరత్నాల పథకాలతో 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలోనే ఇచ్చిన హామీలే కాదు..ఇవ్వని హామీలను సైతం నెరవేర్చారు.ఈ పథకాలను కొనసాగిస్తు, ప్రజల అవసరాల ప్రధానమైనది అమ్మ ఒడి, రైతు భరోసా, పింఛన్లు ,చేయూత నగదు పెంచటం గొప్ప విషయమే. సీఎం పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు, మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్తాం. మరోసారి వైఎస్సార్ సీపీకి విజయం తథ్యం. – భరత్, ఎమ్మెల్సీ, కుప్పం

### జగనన్న మాటంటే మాటే



మేనిఫెస్టోకు కొత్త అర్థం చెప్పారు జగన్‌మోహన్‌రెడ్డి. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చెప్పిన నెలలో నెరవేర్చారు. ఆచరణ సాధ్యం కాని హామీలతో జనాన్ని మోసం చేయడం కాదు..వాస్తవంగా ఏవేవి చేయగలరో వాటిని మాత్రమే చెప్పారు. మొత్తం మీద ఈ మేనిఫెస్టోలో విద్య, వైద్యం, రైతులు, మహిళా సాధికారికారతకు పెద్దపీట వేశారు. –గణేష్ యాదవ్, పలమనేరు

### నిరుద్యోగ యువతపై ప్రత్యేక దృష్టి



వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోలో స్కిల్ హబ్‌ల ఏర్పాటు హామీ ఇచ్చారు. ఇది నిరుద్యోగులు ఉద్యోగాలు పొందడానికి ఎంతగానో ఉపయోగపడేదే. వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను లైవ్‌లో చూశాను. నవరత్నాలతో పేదలకు జరిగిన మేలును సీఎం చక్కగా వివరించి, ఇప్పుడు ఈ మేనిఫెస్టోను చెప్పారు.

–క్రిష్ణమూర్తి రెడ్డి, పలమనేరు

### చేయగలిగిందే చెప్పారు



తాను మళ్లీ గెలిస్తే ఏమి చేయగలరో వాటినే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలో చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, ప్రతి అంశంపై బాగా కసరత్తు చేశాకే ఆయన హామీలపై ఒక నిర్ణయానికి వచ్చినట్టు ఉన్నారు. ఐదేళ్ల పాటు అందించిన సంక్షేమ పథకాలను మరింత మెరుగ్గా అమలు చేయగల సత్తా ఆయనకు మాత్రమే ఉంది. అధికారం కోసం వందల హామీలను ఇచ్చి, కుర్చీ ఎక్కగానే హామీలను అటకెక్కించే వారిలా కాకుండా జగనన్న ఇచ్చిన ప్రతి మాటనూ నెరవేర్చారు. ఇప్పుడు విడుదల చేసిన మేనిఫెస్టోను కూడా పూర్తిగా అమలు చేస్తారనే నమ్మకం మాకుంది.

–గోవిందన్, కదపల్లె

## మరి ఈయన

# చెప్పింది చేయడు..చేసేది చెప్పడు



''ఏందినా.. ఎప్పుడూ సెల్‌ఫోన్ చూస్తుండావు.. మాతో కొంచెం మాట్లాడన్నా.. ఏముందిలేబ్బా! రాజకీయం వీడియోలు చూస్తుండా అంతే.. ఏం సూస్తావులే అన్నా..ఎవరికి వాళ్లకు సెట్ అయ్యేలా పెడుతుండారు.. ఎవర్ని నమ్మాలో తెలీకుండా ఉంది..నిజమే కుప్పానికి చంద్రబాబు భార్య భువనేశ్వరి వచ్చినప్పుడు ఈతూరి లక్ష ఓట్లు మెజారిటీ తెప్పిస్తామని లోకల్ నాయకులు చెప్పినారంట..! కానీ మన చోటా నాయకులు బెదిరించైనా సరే ఓట్లు ఏపిచ్చుకోవాల అని ప్లాన్ చేస్తాండారంట..ఆ.. నేను కూడా ఈ మాట విన్నా.. చంద్రబాబు మాటపై నిలబడి ఉంటే ఎందుకు బెదిరించి ఓట్లడగాల? చంద్రబాబు చెప్తాడు..గెలిచినాక బిస్కెట్ పెడ్తాడని అందరికీ తెల్సు..ఆయన ఇది చేస్తా..అది చేస్తా..అన్నా ఎవురూ నమ్మకుండే.. ఎలక్షను వచ్చేకాడికి బీజేపీ, జనసేన వాళ్లతో కలిసిపాయె.. వాళ్లాడే డ్రామాలు సెల్లు ఫోన్లో చూస్తాంటే ..జెనాలేమైనా ఎర్రిపప్పలా? వాళ్లవన్నీ నమ్మేదానికి..! ఒక్క మాట మీదా ఉండర్నా..చంద్రబాబు ఏం చెప్తాడో..ఆ పవను కల్యాణు ఊగి..ఊగి..జుట్టెగరేసుకుంటా ఆ..వూ..అంటా ఏం మాట్లాడ్తాడో..భలే కామెడీగా అన్పిస్తుండాది..మానిపెస్టో అంట..జనం అంతా దానిమీదే మాట్లాడుతాండారు. జగను ఈరోజు ఈతూరి గెలిస్తే ఏం చేస్తాడో చెప్పినాడంటే వీడియో చూసినా....ఎగస్త్రాగా ఏం చెప్పలేదునా..ఓవరాక్షనూ చేయలేదునా..ఉండేదున్నట్టు చెప్పినాడునా..నాకైతే కరెక్టే అనిపిచ్చినాది..జనం కూడా బాగా నమ్మతాండారు..చెప్పిందే చేస్తాడు..చేసేదే చెప్తాడు అని..మరి చంద్రబాబు? అట్ల కాదే! చెప్పింది చేయడు..చేసేది చెప్పడు..జనం చెవుల్లో మాత్రం పూలు బాగా పెడ్తాడు...కుప్పంకు ఇది చేస్తా..అది చేస్తా..అని చెప్పి గెలిచినోడు ఎన్ని పూలు పెట్నాడో ఏండ్లుగా మనం చూస్తానే ఉండాం కదా.. ఈతూరి ఇంకెన్ని చెప్తాడో చూడాల..'' ఇదీ సంగనపల్లెలో రచ్చబండ వద్ద ఇద్దరి వ్యక్తుల మధ్య ప్రస్తుత రాజకీయాల మీద ఆసక్తికరంగా సంభాషణ. –గుడుపల్లె

## జగనన్న మళ్లీ సీఎం కావాలని పాదయాత్ర



ఐరాల: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ శనివారం కాణిపాకం ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ అభిమానులు 40 మంది కాణిపాకం నుంచి కాలినడకన తిరుమలకు బయలుదేరారు. మోహన్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి నాయకత్వంలో పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్, ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పతో పాటు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు అందరూ విజయం సాధించాలనే మొక్కుబడితో తిరుమలకు పాదయాత్రగా వెళ్తున్నట్లు తెలిపారు. జగనన్న మరోసారి అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి వారికి సంఘీభావం తెలిపి మధ్యాహ్నం భోజన వసతి ఏర్పాట్లు చేశారు.

## సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల ప్రచారం

చిత్తూరు కార్పొరేషన్: పుట్టి పెరిగింది చిత్తూరు కానీ ఉద్యోగం కోసం పలువురు బెంగళూరు, చెన్నై మహానగరాలకు వెళ్లారు. వారికి ఒక ప్రభుత్వ పథకం రాకపోయినా పేదలకు జరుగుతున్న లబ్ధిని చూసి వైఎస్సార్‌సీపీ తరఫున ఎన్నికల ప్రచారం చేశారు. స్థానిక రామ్‌నగర్‌కాలనీలో వైఎస్సార్‌సీపీ నగర యువత అధ్యక్షుడు డీసీ మనోజ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి జగనన్న పాలనలో జరిగిన మేలును తెలియజేశారు. చంద్రబాబు పాలనలో ఇంత మేలు ఎందుకు జరగలేదో ఆలోచించాలన్నారు. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వడం.. అధికారంలో వచ్చాక వాటిని నెరవేర్చకపోవడం రివాజుగా మారిందని, దీనిని ప్రజలు గుర్తెరిగి టీటీపీకి బుద్ధి చెప్పాలని కోరారు. రాజేష్‌రెడ్డి, రెడ్డిసాయి, వినయ్, వివేక్, భాను, కిరన్, శబరీష్, అఖిలేష్‌రెడ్డి, హరిసాయి, మంగ పాల్గొన్నారు.

## పుష్పపల్లకిపై కోదండరాముని చిద్విలాసం



పుష్పపల్లకిలో ఊరేగుతున్న అమ్మవారు



ఉట్లోత్సవంలో తలబడుతున్న యువకులు

పెద్దపంజాణి: శ్రీరామ నవమి ఉత్సవాలలో భాగంగా మండలంలోని రాయలపేటలో శుక్రవారం రాత్రి పుష్పపల్లకి సేవ అంగరంగ వైభగంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో వేదపండితులు సీతా రామలక్ష్మణులు, ఆంజనేయస్వామికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ, పూజలు చేసి నైవేద్యం సవుర్పించారు. రాత్రి సుగంధ పరిమళ భరిత పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి, పుష్పపల్లకిలో అమ్మవార్లను ఆశీనులు చేసి, పురవీధుల్లో ఊరేగించారు. ఆలయ ప్రాంగణం నుంచి బలిజవీధి, బజారు వీధి మీదుగా ఊరేగింపు కోలాటాలు, మంగళవాయిద్యాల హోరు నడుమ సాగింది. ప్రతి ఇంటా మహిళలు టెంకాయలు కొట్టి, కర్పూర హారతులు ఇచ్చారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

**కిటకిటలాడిన బజారు వీధి**

పుష్పపల్లకిని తిలకించడం కోసం చుట్టుప్రక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు రావడంతో రాయలపేటలోని బజారు వీధి జనసంద్రమైంది. తినుబండారాల దుకాణాలు, ఆటవస్తువుల దుకాణాల్లో జోరుగా వ్యాపారం సాగింది.

**ఉత్సాహంగా ఉట్లోత్సవం**

పుష్పపల్లకిలో భాగంగా బాలేపల్లె గ్రామస్తులు ఉట్లోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యువకులు ఉట్టి కొట్టేందుకు నువ్వా, నేనా? అంటూ పోటీ పడ్డారు. విజేతకు నిర్వాహకులు నగదు బహుమతి అందజేసి సత్కరించారు.

**పవళింపు సేవతో పరిసమాప్తం**

చివరి రోజైన శనివారం రాత్రి స్వామివారికి పవళింపు సేవ వేడుకగా నిర్వహించారు. దీంతో 11 రోజుల ఉత్సవాలు పరిసమాప్తమైనట్టు ఆలయ ధర్మకర్తలు జానకిరాం, పట్టాభిరాం తెలిపారు.

## జగనన్నతోనే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి



మహిళకు కరపత్రం అందచేసి మాట్లాడుతున్న భరత్ దంపతులు

• కుప్పం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్

కుప్పం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని కుప్పం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ అన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి శనివారం కుప్పం మండలంలోని రాజనం, మటార్లపల్లెలో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా రెడ్డెప్పను గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర చరిత్రలోనే మాటపై నిలబడ్డ ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. 2019 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం పైగా నెరవేర్చారని, ఈ సారి కూడా ఆచరణకు సాధ్యమయ్యే హామీలతో విడుదల చేసిన మేనిఫెస్టో పేదలు, బడుగుల బతుకుల్లో వెలుగులు నింపే విధంగా ఉందన్నారు. మరో రెండు రోజుల్లో చంద్రబాబు మేనిఫెస్టో విడుదల చేస్తాడని, ఎటూ తాము గెలవలేమనే నైరాశ్యంలో చంద్రబాబు మళ్లీ ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోందన్నారు. గతంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే అటకెక్కించి ఎలా ప్రజలను దగా చేశాడో విస్మరించారన్నారు. రాష్ట్ర ప్రజలతో పాటు కుప్పం జనం ఈ విషయంలో మాటపై నిలబడే నాయకుడినే గుర్తించాలని కోరారు. మే 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని అభ్యర్థించారు. ప్రచారంలో మండల కన్వీనర్ హెచ్ఎం మురుగేష్, శరవణ, నారాయణప్రసాద్, నారాయణ, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





ప్రచారం చేస్తున్న భరత్, తన అన్నను గెలిపించాలని అభివాదం చేస్తున్న భరత్ తమ్ముడు శరత్

## జాబ్ మేళాలో 338మంది ఎంపిక



జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులతో చైర్మన్ బీసీ నాగరాజు

కుప్పం రూరల్: కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం బీసీఎన్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించిన జాబ్ మేళాలో వివిధ ఉద్యోగాలకు 338మంది అభ్యర్థులు ఎంపికయ్యారని బీసీఎన్ విద్యాసంస్థల చైర్మన్ బీసీ నాగరాజు తెలిపారు. జాబ్ మేళాలో ఇంటర్వ్యూలకు మొత్తం 527మంది హాజరయ్యారని, వారిలో సామర్థ్యాల మేరకు ఎంపికైన అభ్యర్థులకు వైస్ చైర్మెన్ సునీల్ రాజ్ అపాయింట్‌మెంట్ లెటర్లను అందజేశారు. రూ.15వేల నుంచి రూ.45 వేల వరకు వేతనం ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుధాకర్‌బాబు, వైస్ ప్రిన్సిపల్ భాస్కరన్, ప్లేస్‌మెంట్ సెల్ ప్రతినిధి జయకుమార్, పీఆర్వో ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మా ఆయనను గెలిపించరూ!



ఎన్నికల ప్రచారంలో పావనీగౌడ, నాయకులు, కార్యకర్తలు

• ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ సతీమణి పావనీగౌడ

వి.కోట: దేశానికే ఆదర్శవంతమైన సంక్షేమం, వైఎస్సార్‌సీపీ విడుదల చేసిన మేనిఫెస్టో గతంలో లాగే ఇలాగే కొనసాగాలంటే జగనన్న మళ్లీ సీఎం చేసుకోవాలని, అలాగే ఎమ్మెల్యే వెంకటేగౌడను, ఎంపీ రెడ్డెప్పను మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి పావనీగౌడ కోరారు. శనివారం మండలంలోని ముదరందొడ్డి పంచాయతీ సుద్దలకుప్పం, నడిపేపల్లెలో ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేశారు. ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వెంకటేగౌడ ఈ ఐదేళ్లలో ఎంతగానో పలమనేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని వివరించారు. ప్రజలందరికీ అందుబాటులో ఉంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజ్ దంపతులు, వైస్ ఎంపీపీ లక్ష్మన్ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ బాలగురునాథ్, సర్పంచులు దామోదరం, శ్రీనివాసులు, నీలమ్మ, నాయకులు ప్రతాప్ రెడ్డి, భూపతి, రాధాకృష్ణ, నరేంద్ర తదితరులతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

**వీ.కోట పంచాయతీలో..**

వి.కోట మేజర్ పంచాయతీలోని ధనపురం, ఖాజీపేటలో సర్పంచ్ పీఎస్ లక్ష్మి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పీఎస్ నాగరాజు ఆధ్వర్యంలో కరపత్ర ప్రచారం చేశారు. వైస్ ఎంపీపీ తమీమ్, పార్టీ మండల మహిళాధ్యక్షురాలు శశికళ, కుమార్‌రాజా తదితరులు పాల్గొన్నారు.

## మాది ఆచరణ సాధ్యం.. బాబుది వంచించే నైజం

• మేనిఫెస్టోపై ఎన్నికల ప్రచారంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు
• వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థన



గంగినాయనపల్లెలో ప్రచారం చేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

బైరెడ్డిపల్లె: గత ఎన్నికల్లో జగనన్న మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి ప్రజల మనసులను గెలుచుకున్నారని, ప్రస్తుత ఎన్నికల తరుణంలో ఆ పథకాలకు సొమ్ము పెంపు చేస్తూ మేనిఫెస్టో విడుదల చేసి తన నిబద్ధతను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చాటుకున్నారని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అన్నారు. చంద్రబాబులా ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇచ్చి వంచించే నైజం కాదని, చెప్పిందే చేస్తాడన్నారు. ఇప్పటివరకు ప్రజలకు పథకాలతో చేసిన మంచి, మేలును దృష్టిలో ఉంచుకుని మరోసారి వైఎస్సార్ సీపీని ఆశీర్వదించాలని ఆయన కోరారు. శనివారం మండలంలోని గంగినాయనపల్లెలో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. పలమనేరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.వెంకటేగౌడ, ఎంపీ అభ్యర్థి ఎన్.రెడ్డెప్పలకు ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాల కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ, ఎన్టీఆర్, దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో కిలో బియ్యం రూ.2కే ఇచ్చేవారని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తరువాత కిలో బియ్యం రూ.5.30 పైసలు చేసి ప్రజలను మోసం చేశాడని గుర్తు చేశారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు 500 రూపాయలు పింఛన్ ఇవ్వడానికి లబ్ధిదారుడు చనిపోతేగానీ ఇంకొకరికి ఇవ్వని పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్న సమయంలో ప్రజలకు ఏమి చేశాడో చూశామన్నారు. డ్వాక్రా సంఘాల మహిళలు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే ఎక్కువ మేలు పొందారన్నారు. అనంతరం పాతురునత్తం , మిట్టకుర్రపల్లె, కొత్తయిండ్లు, పిచ్చిగుండ్లపల్లెలో వైఎస్సార్‌సీపీ నేతలు ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, జెడ్పీటీసీ ఆర్.కేశవులు, రాజంపేట ఎన్నికల పరిశీలకులు బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ సంయుక్త కార్యదర్శి దయానందగౌడు, వైస్ ఎంపీపీలు రూప, నారాయణస్వామి, మండల కన్వీనర్ కార్తీక్, మండల యూత్ ప్రెసిడెంట్ మహేష్, సర్పంచులు వెంకటేష్, రేణుక, రోజా, బాలక్రిష్ణగౌడు, దేవేంద్రరెడ్డి, రాజప్ప, రమణారెడ్డి, రవిచంద్ర, ఎంపీటీసీలు జగదీష్, నాగరాజు, సురేష్, లక్ష్మమ్మ, పార్టీ నేతలు తబ్రాజ్‌బాషా, షాకీర్, ఫైజుల్లా, జయకుమార్‌రెడ్డి, నాగభూషణంరెడ్డి, రెడ్డెప్పగౌడు, శంకర్, చంద్రశేఖర్, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.



పాతురునత్తంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



కొత్తయిండ్లులో ప్రచారం చేస్తున్న బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి, పార్టీ నాయకులు

## క్లుప్తంగా

### జడ్జి దంపతుల బదిలీ


కార్తీక్


సింధు

**పుంగనూరు:** పట్టణంలోని రెండు కోర్టుల న్యాయమూర్తులను బదిలీ చేస్తూ హైకోర్టు శనివారం ఆదేశాలు జారీ చేసింది. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి కార్తీక్, అలాగే అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి సింధు బదిలీ అయ్యారు. వీరు భార్యాభర్తలు కావడంతో విశాఖపట్నం కోర్టుకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు ఆకుల చెన్నకేశవులు ఆధ్వర్యంలో న్యాయమూర్తుల సేవలను కొనియాడి వారికి ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో అడిషినల్ పీపీ హరినాథరెడ్డి, న్యాయవాదులు శివశంకర్‌నాయుడు, పులి రామకృష్ణారెడ్డి, బాలాజికుమార్, హితేంద్రరెడ్డి, ప్రకాష్, ఆనందకుమార్, శ్రీనివాసులు, రవీంద్రనాథ్, ప్రశాంతి, మున్ని పాల్గొన్నారు.

### వలంటీర్ల రాజీనామా


రాజీనామా పత్రాలను చూపుతున్న వలంటీర్లు

**బంగారుపాళెం:** మండలంలోని కూర్మాయిపల్లె, కాటప్పగారిపల్లె పంచాయతీలో పనిచేస్తున్న వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఆయా గ్రామ కార్యదర్శులకు అందజేశారు. స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్న వలంటీర్లపై టీడీపీ, జనసేన నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలకు మనస్తాపం చెంది రాజీనామా చేసినట్లు తెలిపారు.

**ఐరాలలో..**


రాజీనామా పత్రాలను చూపుతున్న వలంటీర్లు

**ఐరాల:** వలంటీర్ వ్యవస్థపై తప్పుడు ప్రచారం చేసిన చంద్రబాబు కూటమికి బుద్ధి చెప్పేందుకే తామంతా రాజీనామా చేస్తున్నామని వలంటీర్లు తెలిపారు. మండలంలోని కామినాయునిపల్లె పంచాయతీలో పనిచేస్తున్న ఏడుగురు వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. వలంటీర్లు మాట్లాడుతూ ప్రభుత్వం అమలుజేసిన సంక్షేమ పథకాల్ని ప్రజలకు నిస్వార్థంగా, అవినీతి రహితంగా అందజేశామని, తమపై తప్పుడు ప్రచారాలు చేస్తున్న పార్టీలకు తగిన గుణపాఠం చెప్పే విధంగా ప్రజల మేలు కోరే ప్రభుత్వానికి అండగా నిలుస్తామని వారు తెలిపారు.

**తవణంపల్లెలో..**


రాజీనామా పత్రాలను చూపుతున్న వలంటీర్లు

**తవణంపల్లె:** మండలంలోని 32 పంచాయతీల్లో పనిచేస్తున్న వలంటీర్లు రాజీనామాలు చేశారు. సేవలందించిన వలంటీర్లను చంద్రబాబు, పవన్‌కల్యాణ్ తీవ్రవాదులుగా చిత్రీకరిస్తూ తీవ్రస్థాయిలో విమర్శించడంతో తమ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు వలంటీర్లు ప్రకటించారు. మా వల్ల ప్రజలకు మేలు జరిగితే చంద్రబాబు గిట్టడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని 17 సచివాలయాల్లోని 265 మంది వలంటీర్లు రాజీనామాలకు సిద్ధమయ్యారు. మండలంలో 47 మంది వలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపీడీఓ వెంకటేశ్వర్లు తెలిపారు. మిగిలిన వలంటీర్లు పంచాయతీ కార్యదర్శులు దగ్గర రాజీనామాలు సమర్పించారు.

### నేడు కూర్మాయిపల్లెలో ప్రచారం

**బంగారుపాళెం:** వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతుగా ఆదివారం కూర్మాయిపల్లె, చిల్లగుండ్లపల్లె పంచాయతీలలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టనున్నట్లు మండల పార్టీ కన్వీనర్ రామచంద్రారెడ్డి తెలిపారు. ఉదయం 6.30 గంటలకు కూర్మాయిపల్లె, సాయంత్రం 5 గంటలకు చిల్లగుండ్లపల్లె పంచాయతీలో ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు పాల్గొనాలని ఆయన కోరారు.

### టీడీపీ అభ్యర్థి ప్రచారం

**పుంగనూరు:** మండలంలోని ఏతూరు, బండ్లపల్లె గ్రామాల్లో పుంగనూరు తెలుగుదేశం అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి తమ అనుచరులతో ప్రచారం చేశారు. శనివారం ఆయన గ్రామాల్లో పర్యటిస్తూ రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లు తెలుగుదేశం పార్టీకి వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.

### ప్రశాంతంగా ఎంజేపీ సెట్

**సదుం:** స్థానిక ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాలలో ఎంజేపీ సెట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్టు చీఫ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ రానున్న విద్యా సంవత్సరంలో 5వ తరగతిలో ప్రవేశానికి పరీక్ష నిర్వహించామన్నారు. 295 మంది విద్యార్థులకుగాను 31 మంది గైర్హాజర్ అయినట్టు చెప్పారు. డిపార్ట్‌మెంటల్ చీఫ్ రామకృష్ణ పరీక్షను పర్యవేక్షించారు.

# పల్లెకొచ్చిన వైద్యం!

- గతంలో వైద్యసేవలకు అవస్థలు
- ప్రస్తుతం ఇంటికొచ్చి వైద్యం
- ఫ్యామిలీ డాక్టర్‌కు శ్రీకారం
- తప్పిన ఆర్థిక కష్టాలు


ఫ్యామిలీ డాక్టర్‌లో వైద్య సేవలు

**కాణిపాకం:** ప్రజారోగ్యమే పరమావధిగా ప్రస్తుత ప్రభుత్వం వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. వైద్య చరిత్రలో సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన ఫ్యామిలీ డాక్టర్ విధానం గ్రామీణ ప్రజలకు వరంలా మారింది. మండల కేంద్రాలు, పట్టణాలకు వెళ్లాల్సిన పనిలేకుండా నాణ్యమైన వైద్యం పేదింటి తలుపు తడుతోంది. గర్భిణులు, బాలింతలు, బీపీ, షుగర్, కేన్సర్, ఇతర దీర్ఘకాల వ్యాధులతో బాధపడుతున్న వారికి క్రమం తప్పకుండా వైద్యం అందిస్తూ వారి ఆరోగ్య పరిరక్షణకు దోహదపడుతోంది.

**విలేజ్ హెల్త్ క్లినిక్‌ల పరిధిలో..**

పూతలపట్టు నియోజక వర్గంలో 10 పీహెచ్‌సీల పరిధిలో 92 విలేజ్ హెల్త్ క్లినిక్ (వీహెచ్‌సీ)లు ఉన్నాయి. వీటి ద్వారా ఫ్యామిలీ డాక్టర్ వైద్యసేవలు అందిస్తున్నారు. రెండు సంచార వాహనాల ద్వారా రోజూ వీహెచ్‌సీల పరిధిలో వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నారు. పీహెచ్‌సీలోని ఇద్దరు వైద్యుల్లో ఒకరు తమ మండలంలోని వీహెచ్‌సీలను ప్రతి నెలా క్రమం తప్పకుండా సందర్శిస్తున్నారు. వైద్యులతో కలిపి 20 మంది వైద్య నిపుణులు, వారి వెంట ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, ఇతర ఆరోగ్య సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు. ప్రజలకు జవాబుదారీ కోసం ఆ వీహెచ్‌సీలో వైద్యసేవల తేదీలను నోటీస్ బోర్డుల్లో పెడుతున్నారు. ఆ రోజు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వీహెచ్‌సీ వద్ద వైద్యశిబిరం ఏర్పాటుచేసి వైద్యసేవలు అందిస్తున్నారు. మధ్యాహ్నం నుంచి ఇళ్ల వద్ద మంచానికే పరిమితమైన రోగుల చెంతకు వెళ్లి చూస్తున్నారు. 14 రకాల వైద్య పరీక్షలతో పాటు 105 రకాల మందులు అందుబాటులో ఉంచి రోగికి అవసరమైన మందులు అందజేస్తున్నారు. ప్రతి నెలా రోగి పరిస్థితిని గమనిస్తూ క్రమం తప్పకుండా వైద్యం అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనం సాగించేందుకు వీలు కలిగిందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**మారిన రూపురేఖలు**

పేదల వైద్యానికి పెద్దపీట వేసిన సీఎం జగన్ నాడు–నేడు ద్వారా ప్రభుత్వ ఆస్పత్రుల రూపురేఖలు మార్చడంతో పాటు వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్స్, ఇతర సిబ్బంది ఖాళీలను భర్తీ చేశారు. విలేజ్ క్లినిక్‌ల ద్వారా గ్రామీణులకు నాణ్యమైన వైద్యాన్ని చేరువ చేశారు. సంపన్నుల మాదిరి పేదలకు ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చారు. గ్రామాల్లో సర్వే నిర్వహించి గర్భిణులు, బాలింతలతో పాటు బీపీ, షుగర్, టీబీ, ఓరల్, బ్రెస్ట్, సర్వేకల్ కేన్సర్ మొదలైన దీర్ఘకాల వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి ప్రతినెలా క్రమం తప్పకుండా వైద్యసేవలు అందిస్తుండడం గమనార్హం.

**గతం..అవస్థలమయం..**

గతంలో వైద్యం కోసం గ్రామీణ ప్రాంత ప్రజలు మండల కేంద్రాల్లోని పీహెచ్‌సీలు, పట్టణాలకు వెళ్లేందుకు తీవ్ర వ్యయప్రయాసలకు గురికావాల్సి వచ్చేది. వైద్యులు, సిబ్బంది, మందుల కొరతతో అక్కడ సేవలు అంతంత మాత్రంగానే ఉండేవి. ఆర్థిక స్థోమత లేక రక్తపరీక్షలు కోసం ప్రైవేట్ ల్యాబ్‌లను ఆశ్రయించేందుకు పేదలు ఇబ్బంది పడేవారు.

**ఫ్యామిలీ డాక్టర్‌తో మెరుగైన సేవలు**



ప్రస్తుత ప్రభుత్వం గ్రామీణ ప్రజల ఆరోగ్యం కోసం తీసుకొచ్చిన ఫ్యామిలీ డాక్టర్ ద్వారా ఇంటి వద్దే మెరుగైన వైద్యం అందుతోంది. గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల ఆరోగ్యం పట్ల ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఇబ్బందులు పడి పట్టణాలకు వెళ్లాల్సిన పని లేకుండా ఇంటి వద్దనే వైద్యం అందడం సంతోషంగా ఉంది. **స్వాతి, వినాయకపురం, బంగారుపాళ్యం**

**పేదల ఆరోగ్యానికి భరోసా**



ప్రస్తుతం ప్రభుత్వంలో పేదల ఆరోగ్యానికి భరోసా లభిస్తోంది. ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా ఆరోగ్య సేవలు అందిస్తున్నారు. మా ఊరికే డాక్టర్లు, సిబ్బంది వచ్చి పరీక్షలు చేసి మందులు ఇస్తున్నారు. గతంలో చిన్నజబ్బు పడినా పట్టణానికి పరుగులు పెట్టేవాళ్లం. ఇప్పుడు పరిస్థితి మారింది. ప్రస్తుత పేదల ప్రభుత్వంలో ఆరోగ్యంపై భరోసా వచ్చింది. **కాంతమ్మ, తవణంపల్లి**

**సమాచారమిచ్చి..సేవ చేస్తున్నారు..**



నెలలో వైద్యులు మా ఊరికొస్తున్నారు. వాళ్లు వస్తున్నారని ముందుగానే ఆశావర్కర్లు, ఏఎన్ఎంల ద్వారా సమాచారం ఇస్తున్నారు. పరీక్షలు చేసి సమస్యలుంటే మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నారు. గతంలో అందుబాటులో వైద్యం అందక అల్లాడిపోయేవాళ్లం. ఇప్పుడు ప్రభుత్వ వైద్యసేవలు బాగున్నాయి. **సుజాత, ఐరాల**

**గడపకొస్తున్నారు..**



నాకు జబ్బు పడితే ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లేదాన్ని. ఇప్పుడు ఊర్లోనే చూసుకుంటున్నా. రెండు వారాలకు ఒకసారి వైద్యులు మా ఇంటికే వచ్చి పరీక్షలు చేస్తున్నారు. రెండు వారాలకు సరిపడా మందులు ఇస్తున్నారు. గతంలో మేమే ఆస్పత్రుల చుట్టూ తిరిగేవాళ్లం. ఇప్పుడు ఆ అవస్థలు తప్పాయి. గడప ముంగిటకే వైద్య సేవలు అందడం ఆనందంగా ఉంది. **–రంజితమ్మ, వెంగమాంబపురం, గుడిపాల**

## ఫ్యాన్‌కు ఓటేస్తే మళ్లీ జనరంజక పాలన


కరపత్రాన్ని అందజేస్తున్న డాక్టర్ సునీల్‌కుమార్

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్
- 35 యర్లంపల్లె, కామినాయనపల్లె పంచాయతీల్లో ప్రచారం


మేకపిల్ల ఎత్తుకుని అవ్వని ఆప్యాయంగా పలకరిస్తున్న సునీల్‌కుమార్

**ఐరాల:** మే 13న జరగనున్న ఎన్నికల్లో రెండు ఓట్లనూ ఫ్యాన్ గుర్తుపై వేసి మరోసారి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జనరంజక పాలనకు బాటలు వేయాలని పూతలపట్టు నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ ఓటర్లను అభ్యర్థించారు. మండలంలోని 35 యర్లంపల్లె, కామినాయనపల్లె పంచాయతీల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు గ్రామాల్లో ఘనస్వాగతం లభించింది. ఇంటింటికీ వెళ్లి జగనన్న ఐదేళ్ల పాలనలో అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ 14 ఏళ్లుగా సీఎంగా పనిచేసిన చంద్రబాబు ఏనాడు ప్రజల సమస్యలు గురించి పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు ఎన్నికల సమయంలో ప్రజల్లోకి వచ్చి తప్పుడు హామీలు ఇస్తున్నారని దుయ్యబట్టారు. అధికారంలో ఉండగా ప్రజలను పట్టించుకోని చంద్రబాబుకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. పేదల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం జగనన్న పాలన సాగించారని, ప్రజా సంక్షేమం కోసం లెక్క లేనన్ని పథకాలు అమలు చేశారని గుర్తుచేశారు. మరోసారి సీఎం జగనన్నను ఆదరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎంపీ అభ్యర్థిగా రెడ్డెప్ప, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను రెండు ఓట్లను ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ మోహన్, మహిళ, శిశు సంక్షేమ శాఖ రాయలసీమ రీజినల్ చైర్‌పర్సన్ శైలజాచరణ్‌రెడ్డి, జెడ్పీటీసీ సుచిత్ర, సర్పంచులు మల్లీశ్వరి, శాంతిసాగర్‌రెడ్డి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు దేవేంద్రరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ధనచంద్రారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, లత, నేతలు పూజారి మోహన్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, లోకనాథ్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రామచంద్రా, చంద్రరెడ్డి, రవీచంద్రరెడ్డి, రవిరెడ్డి, శేఖర్, సుధీర్, చిన్నారెడ్డి, హవీష్‌రెడ్డి, రాజేంద్ర, ఓబుల్‌రెడ్డి, నవాజ్, హరీష్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాము, వీరభద్ర, లోక, సూరి, హరి పాల్గొన్నారు.

**నేడు ఎన్నికల ప్రచారం**

పుల్లయ్యగారిపల్లె, చంద్రయ్యగారిపల్లె, నాంపల్లెలో ఆదివారం ఉదయం 7 గంటలకు తెల్లగుండ్లపల్లె, ఐరువారంపల్లె, కలికిరిపల్లెలో సాయంత్రం 4 నుంచి పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు హాజరుకావాలని ఆయన కోరారు.

## వరసిద్ధుని సేవలో 30,916 మంది భక్తులు

**కాణిపాకం:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామిని శనివారం 30,916 మంది భక్తులు దర్శించుకున్నారు. వచ్చిన పలువురు భక్తులు విరాళ రూపంలో రూ.1,42,230 అందజేశారు. ఇందులో అన్నదానం ట్రస్టుకు రూ.1,15,080, గోసంరక్షణ ట్రస్టుకు రూ.25,318, ఇతర సేవలకు రూ. 1,832 విరాళాలు వచ్చినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు.

## జగనన్న ముఖ్యమంత్రి కావాలని పాదయాత్ర


కాలినడకన తిరుమలకు వెళ్తున్న మోహన్‌రెడ్డి

**ఐరాల:** వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని కోరుతూ కాణిపాకం ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి, ఆయన ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ అభిమానులు 40 మంది శనివారం కాలినడకన తిరుమలకు బయలుదేరారు. మోహన్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి నాయకత్వంలో పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్, ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పతో పాటు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు అందరూ విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ కాణిపాకం నుంచి తిరుమలకు పాదయాత్రగా వెళ్తున్నట్లు తెలిపారు. జగనన్న మరోసారి అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి వారికి సంఘీభావం తెలిపి మధ్యాహ్నం భోజన వసతులు ఏర్పాట్లు చేశారు.

## రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేయండి



యాదమరి: ప్రచారం చేస్తున్న ధనంజయరెడ్డి, లలితకుమారి, దండువారిపల్లెలో నేతల ప్రచారం

**యాదమరి(బంగారుపాళెం):** మండలంలోని 14 కండిగ ముస్లింవాడ, మోటానపల్లె గ్రామాల్లో శనివారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్, ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప గెలుపు కోసం జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయరెడ్డి, మండల నాయకులు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, ఎంపీపీ సురేష్‌బాబు, వైస్ ఎంపీపీ హరినారాయణరెడ్డి, మాజీ జెడ్పీటీసీ మనోహర్, మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ కబీర్‌భాయ్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**బంగారుపాళెంలో..**

**బంగారుపాళెం:** మండలంలోని ముంగరమడుగు, జంబువారిపల్లె, దండువారిపల్లె, మాదవనగర్ గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను నేతలు అభ్యర్థించారు. రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, జెడ్పీటీసీ సోమశేఖర్, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్లప్ప, సింగిల్ విండో చైర్మన్ దత్తాత్రేయరెడ్డి, వ్యవసాయ సలహామండలి డైరెక్టర్ జగదీష్‌రెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు శరత్‌రెడ్డి, కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్‌కుమార్‌రెడ్డి, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు మహేంద్ర, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు నాగరాజ, కోఆప్షన్ సభ్యుడు ఫిరోజ్, మండల యూత్ అధ్యక్షుడు జగదీష్, మైనార్టీ నేత ముబారక్, పాలాక్షిరెడ్డి, గోవిందస్వామి, బీసీ నాయకుడు మార్కొండ, ప్రభునాయుడు, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు రఘుపతిరాజు, విద్యార్థి సంఘ నాయకుడు శైలేష్ పాల్గొన్నారు.

**పూతలపట్టులో..**

**పూతలపట్టు:** మండలంలో ఆకనంపట్టు పంచాయతీలో ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ నేతలు ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మండల కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ద్వారకనాథరెడ్డి, సర్పంచుల సంఘ అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ మణి, అమర్నాథరెడ్డి, షణ్ముగం, ఖాదర్, ప్రవీణ్, నవీన్‌రెడ్డి, భరత్, బాబురెడ్డి పాల్గొన్నారు.

**తవణంపల్లెలో..**

**తవణంపల్లె:** మండలంలోని వైఎస్సార్‌సీపీ నేతలు శనివారం ఉత్తరబ్రాహ్మణపల్లె పంచాయతీలోని గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్‌కు, ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పకు ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. మండల పార్టీ అధ్యక్షుడు హరిరెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపీపీ ప్రతాప్ సుందరరాయల్ రెడ్డి, పార్టీ నేతలు గాంధీబాబు, ప్రకాష్‌బాబురెడ్డి, దామోదరం, సర్పంచ్ దేవరాజులు, బాలాజీ, శరత్‌రెడ్డి, మధుకుమార్, సుజిత్‌రెడ్డి, రాజేంద్ర, తేజారెడ్డి, నాని, పూర్ణచంద్ర, మురుగన్, పరదేశి, మునీంద్ర, రమేష్ పాల్గొన్నారు.



పూతలపట్టు: నేతల ప్రచారం, తవణంపల్లె: ఉత్తరబ్రాహ్మణపల్లె దళితవాడలో నేతల ప్రచారం

## వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి


నక్కబండలో ప్రచారం చేస్తున్న పెద్దిరెడ్డి

**పుంగనూరు:** వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. శనివారం పట్టణంలోని నక్కబండలో ఇంటింటా ప్రచారాన్ని మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, కౌన్సిలర్ మనోహర్‌తో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. పుంగనూరు ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అలాగే పీఆర్‌ఆర్ వారియర్స్ డాక్టర్లు శివ, ప్రభాకర్, శరణ్‌ల ఆధ్వర్యంలో పలువురు పట్టణంలో ప్రచారం చేశారు. అలాగే ఎన్‌ఎస్.పేటలో సీమ జిల్లాల మైనారిటీ సెల్ ఇన్‌చార్జ్ ఫక్రుద్దీన్‌షరీఫ్, కౌన్సిలర్లు రాఘవేంద్ర, భారతి ప్రచారం చేశారు. కౌన్సిలర్లు రెడ్డెమ్మ, రేష్మ, భారత్ టైలర్ల సంఘం ప్రచారం చేశారు. నానబాలగణేష్, రవి, రాజారెడ్డి, ఆవుల హరిప్రసాద్, శ్రీనివాసులు, రెడ్డెప్ప, పీఎల్.శ్రీధర్, మహేంద్రరావు, త్రిమూర్తిరెడ్డి, ఆర్‌కె.రామకృష్ణ, బాలకృష్ణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సురేష్, ఎన్వీటి కిషోర్, సలామత్, అంజాద్, రామకృష్ణ, ఖాన్, నరసింహులు, ఖాదర్‌బాషా, రాఘవ, రషీద పాల్గొన్నారు.

**పులిచెర్లలో..**

**పులిచెర్ల(కల్లూరు):** రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నేతలు ప్రచారం నిర్వహించారు. పులిచెర్ల పంచాయతీలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ కరపత్రాలను అందజేశారు. పుంగనూరు ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, రాజంపేట ఎంపీగా మిథున్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ మాజీ చైర్మన్ మురళీధర్, జిల్లా ప్రింటింగ్ ప్రెస్ చైర్మన్ మురళీమోహన్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ నాథమునిరెడ్డి, అలీభాయ్, జేసీఎస్ కన్వీనర్ ముర్వత్ బాషా, సర్పంచ్ రాణెమ్మ, ఆనంద, రాయల్‌మోహన్, ప్రభాకర్, నిరంజన్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, కేశవులునాయుడు, సైదులు, శ్రీధర్, గురుస్వామి, మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

**రొంపిచెర్లలో..**

**రొంపిచెర్ల:** రొంపిచెర్లలో శనివారం వైఎస్సార్‌సీపీ నేతలు ఇంటింటా ప్రచారం చేశారు. మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఇబ్రహీంఖాన్, నీలోఫర్, చెంచురెడ్డి, కరీముల్లా, నాగిశెట్టి రెడ్డెన్న, మల్లికార్జునరెడ్డి, చిన్న నాగరాజ, అలీంఖాన్, సిరాజీవుస్సీషా, చిన్న నాగరాజ, లక్ష్మయ్య, గఫర్, మస్తాన్ పాల్గొన్నారు.

**సదుంలో..**

**సదుం:** జోగివారిపల్లె పంచాయతీ పరిధిలో వైఎస్సార్‌సీపీ నేతలు ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్సీపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్ రెడ్డి, సర్పంచ్ అనితాకుమారి, మాజీ సర్పంచ్ రత్నారెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జి ప్రకాష్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, ఎల్లారెడ్డి, రమణారెడ్డి, ఎర్రయ్య, నవీన్, సుబ్రమణ్యంరెడ్డి, సుబ్బారెడ్డి, రమేష్ పాల్గొన్నారు.


వారణాసివారిపల్లెలో నేతల ప్రచారం


సదుంలో నేతల ప్రచారం



పులిచెర్లలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు, పుంగనూరులో పీఆర్‌ఆర్ వారియర్స్ ప్రచారం

### ఇంటికి నిప్పు పెట్టారని ఫిర్యాదు

**సదుం:** ఇంట్లో ఎవరూ లేని సమయంలో పెట్రోల్ పోసి నిప్పు పెట్టేందుకు ప్రయత్నించారని ఫిర్యాదు అందినట్టు ఎస్‌ఐ మారుతి శనివారం తెలిపారు. నడిగడ్డకు చెందిన రామకృష్ణ కుమార్తె కీర్తన తాము బయట ప్రాంతంలో ఉన్న సమయంలో కొందరు భూతగాదాల నేపథ్యంలో నిప్పు పెట్టేందుకు ప్రయత్నించినట్లు ఫిర్యాదు చేశారని, నలుగురు వ్యక్తులపై ఆమె అనుమానం వ్యక్తం చేసినట్టు ఎస్‌ఐ చెప్పారు. సంఘటన స్థలాన్ని ఎస్‌ఐ పరిశీలించి కేసు నమోదు చేశారు.


సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు